# తెలంగాణ రక్షణ సేన పార్టీలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నుండి భారీ చేరికలు

- **అధ్యక్షురాలు కవిత సమక్షంలో బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో 250 మందికి పైగా పార్టీలో చేరిక**

**ఆదిలాబాద్ జిల్లా మే 17**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతానికి కీలక అడుగు పడింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కవిత సమక్షంలో బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో వంద మందికి పైగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు మరియు కార్యకర్తలు తెలంగాణ రక్షణ సేన పార్టీలో ఘనంగా చేరారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హక్కుల పరిరక్షణ, యువత ఉపాధి, రైతుల సంక్షేమం మరియు సామాజిక న్యాయం కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎదుగుతోందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ లక్ష్యమని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త ప్రజల కోసం సేవ చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన నాయకులు తెలంగాణ రక్షణ సేన పార్టీ సిద్ధాంతాలు మరియు నాయకత్వంపై విశ్వాసంతో చేరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.







## సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై యువత అప్రమత్తంగా ఉండాలి

- **నాల్గవ టౌన్ ఎస్‌హెచ్ఓ సతీష్**

**నిజామాబాద్ జిల్లా, మే 17(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ నగరంలోని నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల 25వ డివిజన్ గోనెరెడ్డి ఫంక్షన్ హాల్‌లో 'మన వార్డు మన భద్రత' కార్యక్రమంలో భాగంగా ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. నాల్గవ టౌన్ ఎస్‌హెచ్‌ఓ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. కాలనీల్లో భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఆవశ్యకమని, ఇవి నేరాల అదుపునకు మూడో కన్నులా పనిచేస్తాయని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, క్రీడల వైపు మొగ్గు చూపాలని, వారి భవిష్యత్తును పాడుచేసుకోవద్దని పిలుపునిచ్చారు. అలాగే మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాల బారిన పడేయవద్దని కోరారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరైన చింతకాయల రాజు మాట్లాడుతూ.. సమాజ హితం కోసం పోలీసులు నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. తమ్మును ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ఫోర్త్ టౌన్ ఎస్‌హెచ్‌ఓ గారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సదస్సులో ఫోర్త్ టౌన్ డబ్ల్యూపీఓ సాయన్న, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశానుసారం నిర్మల్. వడుర్,నుంచి బోథ్ కు ప్రత్యేక బస్సు లు

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 17(డి డి 9 వార్త ):-**

నిర్మల్ ఆర్టీసీ డిపో నుంచి నేరడిగొండ మండల్ వడూర్ నుంచి బోథ్ కు ప్రత్యేక బస్ లని నడిపానున్నట్లు నిర్మల్ ఆర్టీసీ డి.ఎ.మ్ పండరి తెలిపారు. ఉదయం సాయంత్రం వేళ లో వడూర్ నుంచి ధన్నూర్, దర్భ తదితర గ్రామాల ప్రయాణికుల డిమాండ్ ల మేరకు ఈ ప్రత్యేక బస్సు సర్వీస్ లను ప్రారం బించారు ఆర్.టి.సి .బస్ లో సురక్షిత ప్రయాణం ఉంటుందని తెలిపారు. నేరడిగొండ .వడూర్ . ధనూర్ .బి బోథ్ ఆర్.టి.సి. సేవలు సందర్భం గా ధన్నూర్.బి గ్రామానికి విచ్చేసిన ఆర్.టి.సి .బస్ కి యువకులు స్వాగతము పలికారు.రాజకీయ నాయకులు స్వాగతము పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ విడిసి కమిటీ గిన్నూర్ రాజేశ్వర్, గుండయ్య, బి. ఆర్. ఎస్.వార్డు మెంబర్ లు సదా శివ్.అసాల,నల్లాల. రవీందర్,కారం.జనార్ధన్, బి. ఆర్.ఎస్.లీడర్ గడ్డం .ప్రకాష్ రెడ్డి ,మూసుకు రాజేశ్వర్,మాజీ. సర్పంచ్.గంగాధర్, అభిలాష్.కాల్వ మొదలగు వారు పాల్గొన్నారు.




## ఇసుక అక్రమ రవాణాపై చీత ఫోర్స్ మెరుపు దాడి

**నిజామాబాద్ జిల్లా, మే 17(డీడీ9 వార్త) :**

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రత్యేక ఆదేశాల మేరకు ఆదివారం చీత ఫోర్స్ బృందాలు జిల్లావ్యాప్తంగా మెరుపు తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో భాగంగా సి.సి.ఎస్ ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వెల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మికంగా దాడులు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా ఇసుకను తరలిస్తున్న 14 టైర్ల లారీని పోలీసులు ఈ సందర్భంగా గుర్తించి, చాకచక్యంగా పట్టుకున్నారు. ప్రాథమిక విచారణలో ఆ వాహనం ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో లారీని స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పట్టుబడిన లారీని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం వెల్పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించి, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ.. జిల్లాలో సహజ వనరుల సంరక్షణకు, అక్రమ వ్యాపారాల నియంత్రణకు చీత ఫోర్స్ ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరిపినా, అక్రమంగా రవాణా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లా వ్యాప్తంగా ఈ నిరంతర నిఘా ఇలాగే కొనసాగుతుందని ఆయన అక్రమార్కులను హెచ్చరించారు.



## డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు

**నిజామాబాద్ జిల్లా, మే 17(డీడీ9 వార్త) :**




నిజామాబాద్ నగరంలో డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ మొదటి సంవత్సరం పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షల కోసం నగరంలోని ప్రభుత్వ డైట్ మల్లారం, ప్రభుత్వ హైస్కూల్ ఖిల్లా పరిధిలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 BNSS అమలులో ఉంటుందని సీపీ స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ వంద మీటర్ల పరిధిలో ఇద్దరి కంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం నిషిద్ధమని ఆయన పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు తప్పనిసరిగా మూసివేయాలని ఆయా యజమానులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచుతామని వెల్లడించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరూ ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని కాంక్షిస్తూ కమిషనర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆడపిల్ల పెళ్లికి10.000 రూ,, నగదు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ MAహాకీము

**నిజామాబాద్ పోతంగల్ మే 17(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం లోని జల్లాపల్లి గ్రామంలో రవుఫ్ కూతురు అల్ఫియా పెళ్లికి పొతంగల్ మండల బిఆర్ఎస్ నాయకుడు, సామాజిక కార్యకర్త డాక్టర్ హకీమ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ, జల్లాపల్లి ఆబా ది . ప్రెసిడెంట్ మజీద్ నాకు సమాచారం ఇవ్వడం జరిగింది. రావూఫ్ ఆరోగ్యం పరిస్థితి బాగా లేకపోవడం, క్యాన్సల్ లేకపోతే బాధపడుతున్న పరిస్థితుల్లో తన కూతురు పెళ్లికి తనకు తోచిన సహాయం అందజేశానని తెలిపారు . డాక్టర్ హకీమ్ కు గ్రామస్తులు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు గ్రామం తరపు నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మజీద్ ప్రెసిడెంట్ యూసుఫ్ అహ్మద్, ఇస్మాయిల్, జునేద్, రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఇంటర్ సప్లమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద 108 సేవలు

**నిజామాబాద్ పోతంగల్ మే 17(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పలు మండలాల్లో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిమిత్తం వేసవి కాలం ఎండ ప్రభావం తీవ్రంగా ఉండడంతో విద్యార్థుల దృష్టి పట్ల పరీక్ష కేంద్రాల వద్ద 108 సేవలు వినియోగించుకోవాలని విద్యార్థులకు ఎటువంటి ఆటంకం కలగకుండా 108 సేవలు వినియోగించుకునేలా పరీక్ష కేంద్రాల వద్ద 108 సేవలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం 108 సేవలు వినియోగించుకునేలా ఏర్పాటు చేసింది. నిజాంబాద్ డిస్టిక్ కోటగిరి మండలం ప్రభుత్వ కళాశాల వద్ద పొతంగల్ 108 సిబ్బంది టెక్నీషియన్ నారాయణ మరియు పైలెట్ ఎండి కలీం పరీక్ష కేంద్రాల వద్ద ఉండి సేవలు అందించే విధంగా నిజాంబాద్ సూపర్వైజర్ స్వరాజ్ ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ పోతంగల్ 108 సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడంతో పరీక్ష కేంద్రాల వద్ద సప్లమెంటరీ పరీక్ష కేంద్రాలు పూర్తయ్యే వరకు 108 సేవలు అందించేలా చూడాలని ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ మరియు సూపర్వైజర్ స్వరాజ్ పోతంగల్ 108 సిబ్బందికి సూచించారు.



## రాత్రివేళ రోడ్డు మరమ్మతులు: చొరవ చూపిన పోతంగల్ సర్పంచ్ కల్లూరి సంధ్య బజరంగ్

**నిజామాబాద్ పోతంగల్, మే 17(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో పాడైపోయిన రోడ్లకు మరమ్మతులు చేపట్టే కార్యక్రమాన్ని సర్పంచ్ కల్లూరి సంధ్య బజరంగ్ గారు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రాత్రి వేళ పనులు ప్రారంభించారు. గుంతలు పడిన చోట ఇసుక, కంకర వేసి లెవెల్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని వినియోగిస్తూ కూలీలతో పనులు చేయిస్తున్నారు.

సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన సెంటర్‌లో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. వర్షాకాలం వస్తే ప్రజలు చాలా ఇబ్బంది పడతారు. అందుకే పగటిపూట ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రాత్రివేళ పనులు చేపట్టాం. త్వరలోనే పూర్తి స్థాయిలో రోడ్డు వేయిస్తాం" అని తెలిపారు. పండుగ వాతావరణం నెలకొన్న సెంటర్‌లో రోడ్డు మరమ్మతులు చేపట్టడంతో స్థానికులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ చొరవను అభినందిస్తున్నారు.



